

ఎన్నికల సిబ్బంది సిద్ధం కావాలి : కలెక్టర్

ప్రజాశక్తి-కందుకూరు :ఇసి మార్గదర్శకాలను పాటిస్తూ స్వేచ్ఛగా, పారదర్శకంగా ఎన్నికలను చట్టబద్ధంగా సమర్థవంతంగా నిర్వహించేందుకు ఎన్నికల సిబ్బంది సంసిద్ధత కావాలనికలెక్టర్ ఎం. హరి నారాయణన్ పేర్కొన్నారు. బుధవారం కందుకూరు పట్టణంలోని శ్రీవెంగమాంబ కళ్యాణ మండపంలో కావలి, కందుకూరు అసెంబ్లీ నియోజ కవర్గాలకు సంబంధించిన బిఎల్ఒలు, సూపర్వైజర్లు, ఎఇఆర్ఒలు ఇఆర్ఒలకు ఓటరు జాబితా తయారీపై వర్క్ షాప్ నిర్వహించారు. తొలుత డిఆర్ఒ వెంకట నారా యణమ్మ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఎన్నికల సిబ్బంది విధులు, బాధ్యతలపై క్లుప్తంగా వివరించారు. జిల్లా కలెక్టర్ ఎం హరి నారాయణన్ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియను క్రమశిక్షణతో, నిబద్ధతతో చట్టప్రకారం నిర్వహించడం ఎన్నికల సిబ్బంది ప్రధాన కర్తవ్యం అన్నారు. కందుకూరు సబ్ కలెక్టర్ శోభిక, కావలి ఆర్‌డిఒ శీనానాయక్ ఉన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ హరినారాయణన్

ప్రాజెక్టుల నిర్మాణానికి వేసిన పునాది రాళ్లు

సమాధి రాళ్లుగా మిగిలాయి..!

సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వి కృష్ణయ్య విమర్శ - కొనసాగుతున్న సిపిఎం పాదయాత్రలు

మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వి కృష్ణయ్య

ప్రజాశక్తి-కందుకూరు : రాష్ట్రంలో ప్రాజెక్టుల నిర్మాణానికి వేసిన పునాది రాళ్లు సమాధి రాళ్లుగా మిగిలిపోయాయని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వి కృష్ణయ్య విమర్శించారు. నెల్లూరు జిల్లా సమగ్రాభివృద్ధి జరగాలని కోరుతూ సిపిఎం చేపట్టిన పాదయాత్ర మంగళవారం రాత్రి కందుకూరు చేరింది. ఈ సందర్భంగా అంబేద్కర్ బొమ్మ వద్ద జరిగిన బహిరంగ సభలో వి కృష్ణయ్య మాట్లాడారు. ప్రజా సమస్యలు తెలుసుకోవడానికి సిపిఎం పాదయాత్రలు చేపట్టిందన్నారు. కేంద్ర ప్రభుత్వం 90 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 98 శాతం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేసినట్లు చెబుతున్నాయని, వారు చెపుతున్న మాటల్లో వాస్తవాలను పరిశీలించాల్సిన అవసరముందన్నారు. ప్రభుత్వాలు అంత పెద్ద ఎత్తున హామీలు అమలు చేసి ఉంటే రైతులు ఎందుకు చనిపోతున్నారో చెప్పాలని ప్రశ్నించారు. కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని చెప్పి ఇవ్వలేదన్నారు. ఉన్న 5 కోట్ల ఉద్యోగాలు మోడి ఊడ గొటారన్నారు. బిజెపిని వ్యతిరేకించే దాదాపు 5 వేల మందికి ఐటీ నోటీసులు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తుందని కృష్ణయ్య పేర్కొన్నారు. బహిరంగ సభలో నెల్లూరు జిల్లా సిపిఎం కార్యదర్శి మూలం రమేష్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, ఎస్.కె మున్వర్ సుల్తానా, జి వెంకటేశ్వర్లు ,జివిబి కుమార్ ,ముప్పరాజు కోటయ్య పాల్గొన్నారు.

పాదయాత్రకు ఘనస్వాగతం

గుడ్లూరు : నెల్లూరు జిల్లా సమగ్రాభివృద్ధి కోరుతూఈనెల 2న మండలంలోని చేవూరులో ప్రారంభమైన సిపిఎం పాదయాత్ర బుధవారం గుడ్లూరు చేరుకుంది. స్థానిక కార్యకర్తలు, ఐద్వా నేతలు, అంగన్వాడీ కార్యకర్తలు సిఐటియు కార్యకర్తలు , ఆటో వర్కర్స్ యూనియన్ సభ్యులు ఘనస్వాగతం పలికారు. కందుకూరు మండలం, కొండముడుసుపాలెం దగ్గర నుంచి మాపాడు, మాచవరం, మీదుగా గుడ్లూరు లోని స్థానిక విద్యుత్ కార్యాలయం వద్దకు చేరింది. ఐద్వా మహిళలల ఆధ్వర్యంలో పూలు చల్లి సాదర స్వాగతం పలికారు. సిపిఎం మండల కన్వీనర్ జి వెంకటేశ్వర్లు సిపిఎం మద్దిశెట్టి జాలయ్య సిపిఎం కార్యదర్శి కొట్టే వెంకయ్య, జి స్టాలిన్ ఆటో వర్కర్స్ యూనియన్ నేతలు రాజేష్ పాల్గొన్నారు.

దేశ సంపద కార్పొరేట్లకు ధారాదత్తం..

కేంద్రంలో ఉన్న బిజెపి సర్కారు దేశ సంపదను కార్పొరేట్ సంస్థలకి అప్పగించడంలో నిమగ్నమైందని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు జ లా అంజయ్య విమర్శించారు. జిల్లా సమగ్రాభివృద్ధి కోరుతూ సిపిఎం నిర్వహిస్తున్న పాదయాత్ర బుధవారం గుడ్లూరు చేరుకుంది. ఈ సందర్భంగా గుడ్లూరు బస్టాండ్ సెంటర్లో జాతాను ఉద్దేశించి జాలా అంజయ్య మాట్లాడారు. మూలధారమైన రైల్వేలు ఓడరేవులు ఆదాని అంబానీ లాంటి బడా సంపన్నులకి కారు వచ్చావుగా అప్పగించేందుకు సిద్ధమయ్యారని విమర్శించారు. నెల్లూరు జిల్లా కార్పొరేషన్ మాజీ నాయకులు మాదాల వెంకటేశ్వర్లు అన్నారు సీనియర్ సిపిఎం నాయకులు ముప్పరాజు కోటయ్య సిపిఎం గుడ్లూరు మండల కన్వీనర్ జి వెంకటేశ్వర్లు ప్రసంగించారు మండల సిఐటియు నాయకులు కే వెంకయ్య మద్దిశెట్టి జాలయ్య కోమరగిరి అంజయ్య కందుకూరు సిపిఎం కార్యదర్శి ఎస్కే గౌస్ 5వ సంఘం నాయకురాలు శంకర విజయ లక్ష్మి ఐద్వా జిల్లా నాయకురాలు ఎస్.కె సుల్తానా ఉన్నారు.

గుడ్లూరులో మాట్లాడుతున్న జాలా అంజయ్య

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి -నెల్లూరు :రూరల్ నియోజకవర్గంలోని 33వ మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్లో రు.60 లక్షల నిధులతో పలు అభివద్ధి నిర్మాణ కార్యక్రమాలకు ఎంపి ఆదాల ప్రభాకర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. బుధవారం 33వ డివిజన్లోని చిన్నతాతయ్య స్కూలు వెనుక వైపు వెంగళరావునగర్ బీ బ్లాక్ రామాలయం వీధి సమీపంలో రూ.40 లక్షల నిధులతో సిమెంట్ రోడ్లు, మురుగు కాలువల నిర్మాణ పనులకు ఎంపీ శంకుస్థాపన చేశారు. ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి మాట్లాడారు. నగర మేయర్ పొట్లూరి స్రవంతి, మాజీ డీసీసీబీ చైర్మన్ ఆనం విజయకుమార్ రెడ్డి, విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి పాల్గొన్నారు.

బిఎస్ఎన్ఎల్ సర్వీస్ సెంటర్ ప్రారంభం

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు బిఎస్ఎన్ఎల్ టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ కార్యాలయంలో కస్టమర్ సర్వీస్ సెంటర్‌ను ప్రారంభించినట్లు కందుకూరు బిఎస్ఎన్ఎల్ డిఇ శ్రీనివాస్ రావు తెలిపారు. సర్వే సెంటర్లో ల్యాండ్ లైన్, బ్రాడ్‌బ్యాండ్ బిల్లులు కట్టించుకోనున్నారు. కొత్త ఫోర్ జి సిమ్ కార్డులు తోపాటు రీఛార్జిలు చేయపబడతాయన్నారు. విని యోగదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

నిరాశ్రయులకు కేంద్రాలు ఏర్పాటు

ప్రజాశక్తి -నెల్లూరు :నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో స్థానిక పాత మున్సిపల్ కార్యాలయం ప్రాంగణంలో నిరాశ్రయులకోసం నిర్వహిస్తున్న కేంద్రానికి అదనంగా మరో రెండు నూతన కేంద్రాలను ఏర్పాటు చేయాలని అధికారులను కమిషనర్ వికాస్ మర్మత్ ఆదేశించారు. కొండాయపాలెం బిసి వసతి గహం ప్రాంగణం, ఎబిఎం ప్రాంగణాలను కమిషనర్ బుధవారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ పాత మున్సిపల్ కార్యాలయంలో నిరాశ్రయుల సంఖ్య పెరుగుతున్న కారణంగా నూతన వసతి కేంద్రాలను ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. అదనపు కమిషనర్ శర్మద, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకట రమణ, డాక్టర్ జిజియా బాయ్,మెడికల్ ఆఫీసర్లు ,టి.పి.ఆర్.ఓ ప్రసాద్, మెప్మా పి.డి రవీంద్ర ఉన్నారు.

పోలీసుల నిర్బంధాలను ఛేదించి

టిడిపి భారీ శాంతి ర్యాలీ

నగరంలో ఉద్రిక్తత పరిస్థితులు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అరెస్ట్‌ను నిరసిస్తూ టిడిపి నేతలు బుధవారం నెల్లూరు నగరంలో భారీ ర్యాలీ నిర్వహించారు. "బాబుకు తోడుగా ఒక నియంతపై పోరాటం కోసం మేము సైతంమేము" అంటూ రెండు రోజులుగా ప్రకటిస్తున్నారు. టిడిపి, సిపిఐ, జనసేన పార్టీలు శాంతి ర్యాలీని పిలుపునిచ్చారు. విషయం తెలుసుకున్న పోలీసులు నెల్లూరు నగరంలో 144 సెక్షన్ అమల్లో ఉందని ర్యాలీకి అనుమతి లేదని చివరి నిమిషంలో పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు. బుధవారం తెల్లవారుజాము నుంచే జిల్లా వ్యాపితంగా టిడిపి, జనసేన, సిపిఐ నేతల ఇళ్ల వద్ద పహారా కాశారు. నేతలను ఇళ్లలో నుంచి బయటకు రాకుండా నిర్బంధించారు. . ఆపార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్రతోపాటు నెల్లూరు రూరల్ ఎంఎల్‌ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, వెంకటగిరి ఎంఎల్‌ఎ ఆనం రామనారాయణరెడ్డి, కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి నివాసాల వద్ద ఉదయం నుంచి పోలీసులు భారీగా పహారా వేశారు. పోలీసులను నిఘా తెలుసుకున్న నేతలు ఇళ్ల నుంచి వెళ్లిపోయారు. టిడిపి నేతలు, కార్యకర్తలు, నాయకుల ఇళ్ల వద్దకు చేరుకున్నారు. కొన్ని చోట్ల ఉద్రికత్త పరిస్థితులు నెలకొన్నారు. మధ్యాహ్నం నుంచి విఆర్‌సి వద్ద పోలీసులు భారీగా చేరుకున్నారు. సాయంత్రం 4 గంటలకు ఒక్కసారిగా టిడిపి నేతలు పెద్ద ఎత్తున తరలొచ్చారు. కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డికి మద్దతుగా ఆయన అనుచరులు, టిడిపి నేతలు చేరుకున్నారు. విఆర్‌సి నుంచి భారీ ర్యాలీ నిర్వహించారు. జగన్‌కు, వైసిపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినదించారు. సైకో పోవాలి, సైకిల్ రావాలంటూ పెద్దఎత్తున నినదించారు. టిడిపి నేతలు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, ఆనం రామ నారాయణరెడ్డి, కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, కంభం విజయరామిరెడ్డి, పాశం సునీల్‌కుమార్, సిపిఐ నాయకులు దామా అంకయ్య, జనసేన నేత మనుక్రాంత్‌రెడ్డి పాల్గొన్నారు.


నెల్లూరులో భారీ శాంతి ర్యాలీ నిర్వహిస్తున్న టిడిపి శ్రేణులు

బాస్కెట్ బాల్ జట్ల ఎంపిక

ప్రజాశక్తి-కందుకూరు : ఉమ్మడి ప్రకాశం జిల్లా అండర్ – 19 బాల బాలికలు బాస్కెట్ బాల్, హ్యాండ్ బాల్ ఎంపికలు టి ఆర్ ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో బుధవారం జరిగాయి. జిల్లా నుంచి హ్యాండ్ బాల్ ఎంపికలకు సుమారుగా 40 మంది బాలులు, 25 మంది బాలికలు హాజరయ్యారు. వీరిలో నైపుణ్యం కలిగినటువంటి క్రీడాకారులను జిల్లా జట్టుకు ఎంపిక చేశారు. బాస్కెట్‌బాల్ బాల బాలికల ఎంపికలు జరిగాయి. వీరిలో నైపుణ్యం కలిగిన బాలి బాలికలను ఎంపిక చేశారు. స్కూల్ గేమ్స్ సెక్రటరీ ఎం ఆదినారాయణ ఆర్గనైజింగ్ సెక్రటరీ టి సుబ్బారావు తెలిపారు.

కార్మిక నేత నారు కృష్ణయ్య మృతి

-సిపిఎం, సిఐటియు సంతాపం

-నేడు అంత్యక్రియలు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

నారు కృష్ణయ్య (ఫైల్)

సిఐటియు సీనియర్ నాయకులు నారు కృష్ణయ్య(76)బుధవారం తిరుపతిలోని ఓ ప్రయివేటు ఆస్పత్రిలో చికిత్సపొందుతూ మృతిచెందారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆయనకు బార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. విడవలూరు మండలం, చౌకచర్ల ఆయన స్వగ్రామం. సుదీర్ఘంగా సిపిఎం, సిఐటియులో వివిధ బాధ్యతలతో పనిచేశారు. స్పిన్నింగ్ మిల్లులో కార్మికునిగా పనిచేస్తూ, సిఐటియులోకి వచ్చారు. అక్కడ యూనియన్ నిర్వహణలో ప్రముఖ పాత్ర పోషించారు. లారీ వర్కర్స్ యూనియన్‌తోపాటు, సిఐటియులో అనేక సంఘాలను బాధ్యతలు నిర్వహించారు. నక్సల్స్ సిపిఎం నేత మాలకొండారెడ్డిని హత్య చేసిన సమయంలో పార్టీ నగర కార్యదర్శి బాధ్యతలు తీసుకున్నారు. పార్టీ అభివృద్ధికి కృషి చేశారు. సిఐటియు జిల్లా బాధ్యతలతోపాటు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యునిగా, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులుగా పనిచేశారు. కోవూరు నియోజకవర్గం నుంచి సిపిఎం అభ్యర్థిగా పోటీ చేశారు. జిల్లాలో జరిగిన అనేక కార్మిక ఉద్యమాలు, ప్రజా ఉద్యమాల్లో కీలకంగా వ్యవహించారు. ఆయన మృతికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు, మాజీ రాష్ట్ర కార్యదర్శి పి.మధు, సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, ఎం.మోహన్‌రావు, జొన్నలగడ్డ వెంకమరాజు, గోగుల శ్రీనివాసులు, తుళ్లూరు గోపాల్, మూలె వెంగయ్య, కె.అజయ్‌కుమార్, సీనియర్ నాయకులు చంద్ర రాజగోపాల్, జిల్లా కమిటీ సభ్యులు, ప్రజా సంఘాల నాయకులు, సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు టివివి ప్రసాద్, కె.అజయ్‌కుమార్, ఐద్వా జిల్లా కార్యదర్శి ఎస్‌కె మస్తాన్‌బీ, డివైఎఫ్ఐ నాయకులు, సంతాపం ప్రకటించారు. ఆయన కుటుంబానికి సానుభూతి తెలిపారు. గురువారం మధ్యాహ్నం నెల్లూరులోని బాలాజీ నగర్‌లోని ఆయన స్వగృహం నుంచి అంత్యక్రియలు జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు.

ఎన్‌సిసి ఎంపికలు

ప్రజాశక్తి-కందుకూరు : వివేకా డిగ్రీ కాలేజీలో 34 ఆంధ్ర బెటాలియన్ ఎన్‌సిసి ఒంగోలు వారి ఆధ్వర్యంలో నాయబ్ సుబేదారు, హవల్దార్ వారి ఆధ్వర్యంలో ఎన్‌సిసి ఎంపికలు జరిగాయి. ఈ సెలక్షన్లలో బాలికలు 50 మంది, బాలురు 100 మంది మొత్తం 150 పాల్గొన్నారు. కళాశాల చైర్మన్ ఉన్నం భాస్కర రావు గారు కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు గారు డైరెక్టర్స్ జి బాల భాస్కర రావు గారు బి నరేంద్రబాబు గారు మరియు కళాశాల ప్రిన్సిపాల్ అబ్బూరి వెంకటేశ్వర్లు ఎన్‌సిసి ఆఫీసర్ ఎం వేణుగోపాల్ రెడ్డి డిగ్రీ ఇంచార్జ్ డి శ్రీనివాసులు ఉన్నారు.

ఆరోగ్యంపై అవగాహన

ప్రజాశక్తి-కందుకూరు : టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈఎన్‌టి విభాగానికి సంబంధించి ఆరోగ్యంపై అవగాహన సదస్సు బుధవారం నిర్వహించారు. ఈ సదస్సుకు ప్రిన్సిపల్ ఎం రవికుమార్ అధ్యక్షత వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ చీకటి పల్లి హరీష్ కుమార్, చెవి, ముక్కు, గొంతు కు సంబంధించిన అనేక విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. సైనసైటిస్, గురక, ఇయర్ ఫోన్స్, ఇయర్ బడ్లు అధికంగా వాడటం వల్ల చెవులకు కలిగే హాని, వర్టిగో తదితర రుగ్మతలకు సంబంధించి అనేక విషయాలు తెలిపారు. కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వైసిపి ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యం : సిపిఎం

తోటపల్లిగూడూరు :వైసిపి ప్రభుత్వంలో రాష్ట్ర అభివృద్ధికి నోచుకోలేదని సిపిఎం మండల కార్యదర్శి వేగూరు వెంకయ్య, మండల కమిటీ సభ్యులు మారుబోయిన రాజాలు విమర్శించారు. జిల్లా సమగ్రాభివృద్ధి కోసం ఈ నెల 6వ తేదీన చేపట్టనున్న పాదయాత్రను పురస్కరించుకొని బుధవారం తోటపల్లి గూడూరు మండలం నరుకూరులో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. వారు మాట్లాడుతూ జిల్లా అభివద్ధి గురించి అధికార పార్టీ మంత్రులు గాని, ఎమ్మెల్యేలు గానీ మాట్లాడే పరిస్థితి లేదని విమర్శించారు. కేవలం సంక్షేమ పథకాలనే అభివద్ధిగా వైసీపీ ప్రభుత్వం డప్పు కొడుతోందని వారు ఏద్దేవా చేశారు. కార్యక్రమంలో కాల్తిరెడ్డి రమణమ్మ, పచ్చ మధు, బండి శౌరి, నరుకూరు సెంటర్ ఆటో యూనియన్ అధ్యక్షులు నాశన పరశురామయ్య తదితరులు పాల్గొన్నారు.



పోర్టు నిర్మాణం వల్ల ఇబ్బంది కలిగే

ప్రజలకు మేలు చేస్తాం..

కలెక్టర్ ఎం హరినారాయణన్

ప్రజాశక్తి-కందుకూరు

మాట్లాడుతున్న కలెక్టర్ ఎం హరినారాయణన్

రామాయపట్నం పోర్టు నిర్మాణం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్న మూడు గ్రామాల ప్రజలకు అన్ని విషయాలలో మేలు జరిగే నిర్ణయాలే తీసుకుంటున్నామని కలెక్టర్ ఎం. హరి నారాయణన్ తెలిపారు. బుధవారం సాయంత్రం కర్లపాలెం, మొండి వారి పాలెం, సాగిచర్ల , చేవూరు తదితర గ్రామాల ప్రజలు కందుకూరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఎమ్మెల్యే మహీధర్ రెడ్డి సమక్షంలో జిల్లా కలెక్టర్ హరి నారాయణన్‌ను కలిసి తమ సమస్యలను తెలిపారు. . 3 గ్రామాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను కలెక్టర్ కు తెలియ జేయాలని ఎంఎల్‌ఎ మహీధర రెడ్డి తెలిపారు. కర్లపాలెం వాసులకు స్థలాల కేటాయింపు, పరిహారం అందించడంలో ఆలస్యం జరిగిందని, వర్షాకాలం వస్తున్నందున తమకు ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించడానికి అన్ని చర్యలు తీసుకోవాలని ,జెట్టీలు ఏర్పాటు చేయించాలని జిల్లా కలెక్టర్ ను గ్రామస్తులు కోరారు.కలెక్టర్ మాట్లాడుతూ మీకు మంచి జరిగే నిర్ణయాలే తీసుకుంటున్నామన్నారు. తొలుత ఎంఎల్‌ఎ మహీధర్ రెడ్డి రెవెన్యూ, భూ సమస్యలు ,సిపిడబ్ల్యు స్కీమ్ ,మేపాడు మైనర్ ఇరిగేషన్ ట్యాంకు తదితర సమస్యలపై కలెక్టర్ హరి నారాయణన్ దష్టికి తీసుకు వచ్చి చర్చించారు. పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఎంఎల్‌ఎకు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఆర్ .కూర్మానాధ్ సబ్ కలెక్టర్ ఎస్ఎస్ శోభిక , పోర్టు అధికారి ఐ.వి.రెడ్డి సూపరిటెంట్ ఇంజనీర్ రత్నం పాల్గొన్నారు.

టిడిపి దీక్షలకు సంఘీభావం

ప్రజాశక్తి-కందుకూరు :25 రోజులుగా రాజమండ్రి జైలులో ఉన్న టిడిపి అధినేత, జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకు మద్దతుగా కందుకూరు నియోజకవర్గంలో ఆ పార్టీ ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిరసన దీక్షలు చేస్తున్నారు. చంద్రబాబు అరెస్టు అయిన మరుసటి రోజు నుంచే ధర్నాలు, ర్యాలీలు చేపట్టారు. అప్పటినుంచి చేపట్టిన రిలే దీక్షలు బుధవారం నాటికి 22వ రోజుకు చేరాయి. అన్ని వర్గాల ప్రజలు చంద్రబాబుకు మద్దతుగా ఈ నిరసన కార్యక్రమాల్లో పాల్గొని సంఘీభావం తెలుపుతున్నారని టిడిపి శ్రేణులు చెబుతున్నారు. ప్రధానంగా మహిళలు, యువత పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాల్లో పాల్గొంటు న్నారన్నారు. బుధవారం దీక్షల ముగింపు సందర్భంగా ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ చంద్రబాబు అక్రమ అరెస్టు పట్ల ప్రజల్లో ప్రభుత్వంపై ఊహించని వ్యతిరేకత వచ్చిందన్నారు. ఆయనను అన్యాయంగా జైలుకు పంపారని ప్రతి ఒక్కరూ నిశ్చిత అభిప్రాయంతో ఉన్నారన్నారు. చంద్రబాబు గొప్పతనం గురించి చెప్పడానికి ఎంత సమయమైనా సరిపోదన్నారు. నియోజకవర్గ పరిశీలకురాలు కుసుమకుమారి మాట్లాడారు. పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీ నరసింహం, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, ఉలవపాడు మండల పార్టీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శీను, క్లస్టర్ ఇంచార్జ్ లు చిలకపాటి మధుబాబు,పిడికిటి రఘునాధరావు ఉన్నారు.

బాబుతో నేను..చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ కందుకూరు పట్టణంలో బుధవారం సాయంత్రం బాబుతో నేను కార్యక్రమాన్ని నిర్వహించారు. నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు, నియోజకవర్గ పరిశీలకురాలు కుసుమ కుమారి పార్టీ నాయకులు ప్రతి దుకాణానికి వెళ్లి, చంద్రబాబు అరెస్టు వెనుక కుట్రను వ్యాపారులకు వివరించారు. తొలుత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి నాగేశ్వరరావు పూలమాలతో నివాళులర్పించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా, గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన అన్నా క్యాంటీన్ భవనాన్ని ఇంటూరి నాగేశ్వరరావు పరిశీలించారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, నాయకులు కొత్త వెంకటేశ్వర్లు, కొత్తూరి వెంకట సుధాకర్, షేక్ నజీర్, మోదడుగు శీను, వలేటి వెంకటేశ్వర్లు, భాస్కరుని సుధాకర్, మురారిశెట్టి బాలాజీ, చిలకపాటి మధు, చదలవాడ కొండయ్య, వడ్డెళ్ళ రవిచంద్ర, బెజవాడ ప్రసాద్, షేక్ రఫీ, గోచిపాతల మోషే, రెబ్బవరపు మాల్యాద్రి, రాయపాటి శ్రీనివాసరావు, షేక్ మున్నా, ముచ్చు వేణు ఉన్నారు.

గుండె వ్యాధుల నివారణపై అవగాహన

నెల్లూరు :నారాయణ ఆస్పత్రి గుండె వైద్యులు డాక్టర్ కె తిలక్ కుమార్ రెడ్డి జెసిఐ ఇండియా సీనియర్ మెంబర్స్ అసోసియేషన్ సభ్యులకు గుండె వ్యాధులపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. నారాయణ హాస్పిటల్ గుండె వైద్యులు డాక్టర్ కె తిలక్ కుమార్ రెడ్డి గుండె జబ్బులకు సంబంధించిన అనేక అంశాలను వివరించారు. గుండెపోటుకు ముందస్తు లక్షణాలు, చికిత్సలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాల గురించి వివరించారు. నారాయణ హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ బి హరి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ నారాయణ ఆస్పత్రిలో గుండె వ్యాధులు విభాగం ఎంతో పటిష్టంగా ఉందన్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎస్ఎంఎస్ జోన్ చైర్మన్ కోట సత్యనారాయణ మాట్లాడుతూ ఈ అవగాహన కార్యక్రమంలో గుండె వ్యాధులపై ఎంతో అవ గాహనను పెంపొందించిన నారాయణ హాస్పిటల్ యాజమాన్యానికి కతజ్ఞతలు తెలిపారు. జెసిఐ ఇండియా వైస్ ప్రెసిడెంట్ పివి సత్యనారాయణ, నారాయణ హాస్పిటల్ ఏజీఎం ఏసి శేఖర్ రెడ్డి ఉన్నారు.

6న 'చలో విజయవాడ'

నెల్లూరు :ట్రాన్స్‌పోర్టు రంగ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 6వ తేదీన జరిగే చలో విజయ వాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జిల్లా ఆటో కార్మిక సంఘం పిలుపు నిచ్చింది. బుధవారం సిఐటియు జిల్లా కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో జిల్లా ఆటో కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మారుబోయిన రాజా కోలగట్ల సురేష్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ఆటో ట్రాన్స్‌పోర్టు డ్రైవర్లందరికీ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మోటార్ వాహన చట్ట సవరణ బిల్లులో ఉన్నటువంటి 307 లాంటి సెక్షన్లు రద్దు చేయాలన్నారు. జిఒ నెంబర్ 21 ను రద్దు చేయాలన్నారు. రోజురోజుకీ పెరుగుతున్న పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలన్నారు. సిఐటియు జిల్లా అధ్యక్షుడు టి వి వి ప్రసాద్, లారీ సప్లయర్స్ యూనియన్ నాయకులు అంకయ్య పాల్గొన్నారు.



అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ ఎం హరినారాయణన్

నిర్ణీత సమయంలో అర్జీలకు పరిష్కారం

కలెక్టర్ ఎం హరినారాయణన్

ప్రజాశక్తి - లింగసముద్రం :లింగసముద్రంలోని తహశీల్దార్ కార్యలయం ఆవరణంలో బుధవారం కలెక్టర్ హరినారాయణన్, జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్ 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమం నిర్వహించి అర్జీలను స్వీకరించారు. ప్రజల నుంచి అర్జీలను సంబంధిత అధికారులకు ఇచ్చి నిర్ణీత కాలవ్యవధిలో పరిష్కరించాలని ఆదేశాలిచ్చారు. నిర్ణీత గడువు లోగా పరిష్కారం కాకపోతే తన దృష్టికి తీసుకురావాలన్నారు.కలెక్టర్ మాట్లాడుతూ జగనన్నకు చెబుదాంలో రెవిన్యూకు సంబందించిన సమస్యలు ఎక్కువగా ఉన్నాయని,వాటిని పరిష్కరానికి చర్యలు తీసుకుంటామన్నారు. భూ సమస్యలు శాశ్వతంగా పరిష్కరించాలనే లక్ష్యంతో ప్రభుత్వం జగనన్న శాశ్వత భూహక్కు,భూరక్ష కార్యక్రమం ద్వారా భూములు రీసర్వే చేపట్టినట్లు చెప్పారు. కందుకూరు సబ్ కలెక్టర్ శోభిక,జెడ్పీ సీఈఓ చిరంజీవి,డిపిఓ సుస్మితరెడ్డి,డిఆర్‌డిఎ పిడి సాంబశివారెడ్డి,డ్వామా పిడి వెంకటరావు, అగ్రికల్చర్ జెడి సుధాకర్‌రాజు,ఆర్‌టిసి ఆర్ఎం శేషయ్య,హౌసింగ్ పిడి నాగరాజు, డిఎంఅహెచ్ఓ పెంచలయ్య,సర్వే రికార్డుల ఏడి హనుమాన్ ప్రసాద్,ఐసిడిఎస్ పిడి హేనా సుజన్,డిఇఓ గంగభవాని,సిపిఓ ఏఎస్ రాజు,పలువురు జిల్లా అధికారులు, తహశీల్దార్ ప్రసాద్,ఎంపిడిఓ శేషుబాబు ఉన్నారు.

సిపిఎం పాదయాత్ర పోస్టర్ ఆవిష్కరణ

పొదలకూరు :సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా సమగ్ర అభివద్ధి కోసం జరుగుతోన్న పాదయాత్రను జయప్రదం చేయాలని, స్థానిక సిపిఎం కార్యాలయంలో మంగళవారం పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా నాయకులు కె. పెంచల నరసయ్య, మండల కార్యదర్శి బి.మనోహర్‌లు మాట్లాడుతూ జిల్లా సమగ్ర అభివద్ధి కోసం అక్టోబర్ ఆరో తేదీ నుంచి జరిగే పాదయాత్రలో అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. అక్టోబర్ 6వ తేదీ ఉదయం 10 గంటలకు విరువూరు గ్రామంలో పాదయాత్ర ప్రారంభం అవుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే ఎం.ఎ. గఫూర్, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.మోహన్‌రావు, గోగుల శ్రీనివాసులు, సిపిఎం సీనియర్ నాయకులు చంద్ర రాజగోపాల్ పాల్గొంటారు. దువ్వూరు రంగయ్య, సిహెచ్. యానాదిరెడ్డి, సంజీవయ్య, కల్పన, లక్ష్మీ, ఎల్లయ్య, పెంచలయ్య ఉన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

'మంద కృష్ణ' పాదయాత్రను జయప్రదం చేయండి

నెల్లూరు :షెడ్యూల్డ్ కులాల వర్గీకరణ చట్టబద్ధత కోరుతూ మహాజన నేత మందకష్ణ మాదిగ ఈనెల 7వ తేదీన అలంపూర్ నుంచి హైదరాబాద్ వరకు నిర్వహించ తలపెట్టిన పాదయాత్రకు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని ఎంఎస్‌పి జిల్లా కన్వీనర్ పందిటి అంబేద్కర్ మాదిగ పిలుపు ఇచ్చారు. బుధవారం నగరంలోని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ భవన్లో మాదిగల విశ్వరూప మహాపాదయాత్రలి గోడపత్రికలను ఆవిష్కరణ చేశారు.

'ప్రకాశం' కళాశాలకు అభినందనలు

ప్రజాశక్తి-కందుకూరు :ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాలకు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజిసి) గతవారం మంజూరు చేసిన అటానమస్ గుర్తింపునకు సంబంధించిన అధికారిక ఉత్తర్వులను జెఎన్‌టియు విసి జి.ప్రసాద్ రాజు ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ టెక్నికల్ డైరెక్టర్ డాక్టర్ కే.విజయ్ శ్రీనివాస్ కు మంగళవారం అందజేశారు. విసిని విజయ శ్రీనివాస్ కతజ్ఞతలు తెలిపి,శాలవాతో సత్కరించారు. జెఎన్‌టియు విసితో పాటు డైరెక్టర్ అకడమిక్ ప్లానింగ్(డిఎపి)¬ ఐ.వెంకట్ రెడ్డి, డైరెక్టరు అకడమిక్ ఆడిట్ సాయిబాబా,అసిస్టెంట్ రిజిస్ట్రార్ వైవి మురళి కుమార్,ఐఐఐ పిఅండ్‌టి డైరెక్టర్ కెవిఎస్ మురళీక్రిష్ణ, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామ్స్ సిఇ ఎన్. రామకష్ణయ్య ప్రకాశం యాజ మాన్యాన్ని అభి నందించడం తనకు చాలా సంతోషాన్నిచ్చిందని డాక్టర్ విజయ శ్రీనివాస్ పేర్కొ న్నారు. పరీక్షలు నిర్వహణ గతం కంటే సమర్థవంతంగా నిర్వహించి మంచి ఫలితాలను సాధించాలని సిఇ వెంకట్ రెడ్డి సూచించారని,పిఇసిఎగ్జామ్స్ సూపరిండెంట్, ప్రిన్సిపల్ డాక్టర్ సి.హెచ్.రవి కుమార్ పేర్కొన్నారు. కళాశాల ఎఓ వి.హరిబాబు పాల్గొన్నారు.

కెవిపిఎస్ జెండా ఆవిష్కరణ

నెల్లూరు : కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం రజతోత్సవాల సంద ర్భంగా మనుబోలు సెంటర్లో బుధవారం కెవిపిఎస్ జెండాను ఆవిష్కరించారు. ఆ సంఘం జిల్లా కార్యదర్శి ఆలూరు తిరుపాలు మాట్లాడుతూ కెవిపిఎస్ ఆత్మ గౌరవం, సమానత్వం, కుల నిర్మూ లన ఆశయాలుగా పని చేస్తుందన్నారు. నేటికీ దేశంలో రాష్ట్రంలో అనేక చోట్ల దళితులపై దాడు లు హత్యలు జరుగుతున్నాయిని, దాడి చేసిన వారికి సరైన శిక్షలు విధించకపోవడంతో దాడులు, హత్యలు పునరావతం అవుతున్నాయన్నారు. దేశ వ్యాప్తంగా, రాష్ట్రవ్యాప్తంగా సబ్ ప్లాన్ చట్టాన్ని సరిగా అమలు చేయకుండా దళితులకు అన్యాయం చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా దళితుల నిధులను వారికే ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. కెవిపిఎస్ నాయకులు తలారి దేవదానం, వేడిచర్ల సతీష్ కుల్లూ రు వెంకట సుబ్బయ్య, శ్రీపతి దయాకర్ మాసు వెంకటేశ్వర్లు చెముడుగుంట ఆది శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు క్రీడాకారులు ఎంపిక

తోటపల్లిగూడూరు :రాష్ట్ర స్థాయి పోటీలకు మండలంలోని కోడూరు పంచాయతీ చెన్నపల్లిపాలెం హైస్కూల్ విద్యార్థులు ఎన్నికయ్యారు. ఇటీవల ఎసి సుబ్బారెడ్డి స్టేడియం (నెల్లూరు)లో జరిగిన స్కూల్ గేమ్స్ సెలక్షన్స్ నందు జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల చెన్నపల్లి పాలెం విద్యార్థులు ముగ్గురు రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపికయ్యారు. అండర్–17 వాలీబాల్ కు కె. రాజేష్, అండర్–14 వాలీబాల్ కి బి. ఉపేంద్ర, క్రికెట్ అండర్–17 పోటీలకు ఎం. సాయి అనే విద్యార్థులు ఎన్నికయ్యారు. ఎంపికైన క్రీడాకారులను అభి నందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రావినూతల సాయి ప్రసాద్, వ్యాయామ విద్య ఉపాధ్యాయులు వింజమూరు నాగరాజు, ఫిజిక్స్ ఉపాధ్యాయులు ఫణికుమార్ ఉన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం

ప్రజాశక్తి-సీతారామపురం : విద్యా బోధనలో ఉత్తమ సేవలు చేసినందుకు సెప్టెంబర్ 5వ తేదీన ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న కొండూరు రవీంద్రను స్థానిక మండల విద్యా వనరుల కేంద్రంలో ఫ్యాప్టో తరపున ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంఇఒ మస్తాన్ వలీ పాల్గొన్నారు. ఉత్తమ ఉపాధ్యాయుడు ఉపాధ్యాయ రంగంలో చేసిన సేవలకు గాను ప్రభుత్వం గుర్తించి అవార్డు అందుకున్నందుకు ఆయనను అభినందించారు. అదేవిధంగా ఆయన ఇంకా జీవితంలో ఎన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించి రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు కూడా పొందాలని ఆశించారు. ఆయన చేస్తున్న సేవలను కొనియాడారు. కార్యక్రమంలో సీతారామపురం, ఒగూరు వాండ్ల పల్లి ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, కొండయ్య, బెస్త కాలనీ ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం ఎడమ తిరుపతయ్య, యుటిఎఫ్ మండల అధ్యక్షులు భోగ్యం శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి గొడ్లవేటి వెంకటేశ్వర్లు, సీనియర్ ఉపాధ్యాయ నాయకులు పాల్గొన్నారు.

'మేరా మిట్టీ - మేరా దేశ్'

ప్రజాశక్తి-సంగం : ఎంపిడిఒ కార్యాలయం వద్ద మేరా మిట్టీ – మేరా దేశ్ కార్యక్రమంలో భాగంగా ఎంపిడిఒ గోపి మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వైసిపి నాయకులు రఘునాథ్ రెడ్డి, వలంటీర్లు, సచివాలయం సిబ్బందితో కలిసి ఆయన మొక్కలు నాటారు. 13 సచివాలయ పరిధిలో మట్టిని సేకరించి ఆ మట్టిని కలశంలో ఉంచి ఢిల్లీకి పంపుతామన్నారు.

సిబ్బందితో ఎంపిడిఒ సమీక్ష

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండలంలోని స్థానిక స్త్రీ శక్తి భవనంలో ఎంపిడిఒ శ్రీదేవీ, ఎపిఒ వి.శ్రీనివాసులు బుధవారం ఉపాధి సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధి హామీ సిబ్బంది బాధ్యతగా పనిచేయాలన్నారు. గ్రామాలలో జాబ్‌కార్డు కలిగిన ప్రతి ఒక్కరికీ ఉపాధి పని కల్పించాలన్నారు. కొలతల ప్రకారం పనులు చేయించాలని తెలిపారు. పని ప్రదేశాలలో హాజరు నమోదు చేయాలన్నారు. పంచాయతీల వారీగా సమీక్షించారు.

టిడిపి ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-కలిగిరి : మాజీ ఎంఎల్ఎ, ఉదయగిరి నియోజకవర్గం ఇన్‌ఛార్జి బొల్లినేని వెంకట రామారావు ఆదేశాల మేరకు రాష్ట్ర బిసిసెల్ అధికార ప్రతినిధి గంజాం రాఘవేంద్ర ఆధ్వర్యంలో బుధవారం కాకుటూరు గ్రామంలో ఇంటింటికి వెళ్లి 'బాబుతో నేను' కరపత్రాలను పంచారు. మాజీ సిఎం చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును గూర్చి వివరించారు. కార్యక్రమంలో బూత్ ఇన్‌ఛార్జి బాపనపల్లి రాజ, తెలుగు రైతు నాయకుడు పెనుమల్లి కొండలరావు, తెలుగుయువత నాయకుడు పెనుమల్లి దుర్గ ప్రసాద్, వేములపాటి కోటయ్య, ప్రొఫెషనల్ వింగ్ నాయకుడు మధన్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి-ఉదయగిరి : రెవెన్యూ సిబ్బందిని సమాయాత్తం చేసి మండలంలో నెలకొన్న రెవెన్యూ సమస్యలను పరిష్కరించడమే తన ధ్యేయమని నూతన తహశీల్దార్‌గా సానా శ్రీనివాసులు రెడ్డి అన్నారు. బుధవారం ఆయన నూతన తహశీల్దారుగా బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ తహశీల్దారుగా విధులు నిర్వహించానని ఈ ప్రాంత ప్రజల సమస్యలు తనకు పూర్తిగా తెలుసునన్నారు. ఇక్కడ తహశీల్దార్‌గా పని చేస్తున్న జగదీష్‌బాబు బదిలీపై వరికుంటపాడు మండలానికి వెళ్లారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి ఉదయగిరి తహశీల్దార్‌గా నియామకం కావడంతో మండల కన్వీనర్ సిఎం ఓబుల్ రెడ్డి వివిధ రాజకీయ పార్టీ నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. అన్ని వర్గాల ప్రజల మన్ననలు పొందిన ఆయన తిరిగి ఉదయగిరి నియామకం కావడం తమకు సంతోషాన్ని కలిగిస్తుందని ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం ఇరువురు తహశీల్దార్‌లను శాలువాలు పూలమాలలతో సత్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ మోడీ, మాజీ ఎంపిటిసి ఉప్పుటూరు హరి, శ్రీనివాసులు రెడ్డి, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

ఆశ్రమంలో అన్నదానం

ప్రజాశక్తి-కొడవలూరు: మండలంలోని టపాతోపు విశ్వజనని అనాథాశ్రమంలోని బాలబాలికలకు బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. డ్రైమ్ సర్వేలెన్స్, ఇంటలిజెన్స్ కౌన్సిల్ రాష్ట్ర కోఆర్డినేటర్ చుక్కా పవన్‌కుమార్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని ఆయన మిత్ర బృందం ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మిత్ర బృంద సభ్యుడు స్వర్గా నవీన్ మాట్లాడుతూ అనాథ బాలబాలికలకు తనవంతు సాయపడాలన్న ఉద్దేశంతో పవన్‌కుమార్‌రెడ్డి ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించాలని సూచించారన్నారు. ఆశ్రమంలోని బాలలకు అవసరమైన వితుతలకు తనవంతు నిధులు సమకూర్చుతానని వషన్ కుమార్ రెడ్డి హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మిత్ర బృంద సభ్యులు కాగితాల సాయి సందీప్, కోటి, సాయిచంద్, రాఘవేంద్ర, రాఘవ, ఆశ్రమ నిర్వాహకులు ఖుర్గా శ్రీలక్ష్మి, ప్రేమ్ సాగర్లు పాల్గొన్నారు.

పైదేరులో మృతదేహం లభ్యం

ప్రజాశక్తి కొడవలూరు : మండలంలోని పైదేరు కాలువలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైన ఘటన బుధవారం వెలుగు చూసింది. వివరాల మేరకు. అల్లూరు రోడ్డులోని కొండాయపాలెం వద్ద పైదేరు కాలువలో వ్యక్తి మృతదేహం ఉన్నట్లు స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. బుచ్చి సిఐ బి.రామారావు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని వెలికి తీసి పరిశీలించారు. మృతదేహం బాగా పాడిపోయి చర్మం ఊడిపోయి ఎముకలు కన్పిస్తుండడంతో మృతుడు ఎవ్వరన్న విషయం గుర్తు పట్టలేని విధంగా ఉంది. మృతుడికి 30-40 సంవత్సరాల మధ్య వయస్సు ఉంటుందని పోలీసులు అంచనా వేశారు. శరీరం ఉన్న పరిస్థితి బట్టి మృతి చెంది నాలుగు రోజులు గడిచి ఉంటుందని పోలీసులు భావిస్తున్నారు. మృతుడు నల్లరంగు నిక్కరు, గోధుమ రంగు చొక్కా ధరించి ఉన్నాడు. పైదేరులో పడి మృతి చెందారా లేక ఇంకేమైనా కారణాలున్నాయా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

అందరికి ఉపయోగపడేలా ఎంజిఆర్ స్మృతివనం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఉదయగిరిలోని మాజీమంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి పేరున ఇంజినీర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేయనున్న ఎంజిఆర్ స్మృతివనం అందరికి ఉపయోగపడే విధంగా నిర్మాణాలు ఉండాలని ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. బుధవారం సాయంత్రం నెల్లూరులోని మేకపాటి నివాసంలో స్మృతివనం ఏర్పాట్లపై ఇంజినీరింగ్ అధికారులతో ఆయన సమీక్షించారు. సుమారు రూ.7 కోట్ల వ్యయంతో 14 ఎకరాల్లో విస్తీర్ణంలో నిర్మించనున్న ఎంజిఆర్ స్మృతివనం అందరికి ఉపయోగపడే విధంగా ఉండాలని వారికి సూచించారు. స్మృతివనంలో ఆహ్లాదకర వాతావరణం కల్పించేలా ప్రత్యేక పార్కులతో పాటు యోగా, ధ్యానకేంద్రాలు ఏర్పాటుపై చర్చించారు. ఓపెన్ ఎయిర్ థియేటర్‌తో పాటు పిల్లల కోసం ఆటస్థలం, వ్యాయామానికి అనువైన స్థలాలు ఏర్పాటు, వాకింగ్ ట్రాక్‌తో పాటు పలు ఏర్పాట్లపై ఎంఎల్ఎ మేకపాటి ఆర్కిటెక్ అధికారులతో చర్చించారు. పర్యాటక కేంద్రమైన ఉదయగిరిలో ఎంజిఆర్ స్మృతివనం సైతం మరో పర్యాటక కేంద్రంగా అందరికి ఆహ్లాదం కలిగించే విధంగా ఉండాలని ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు.

రైతులకు వెన్నుదన్నుగా ప్రభుత్వం

ప్రజాశక్తి-కోవూరు : రైతులకు గట్టి మేలు తలపెట్టాలని ఆకాంక్షలు కృషి చేసే వ్యక్తి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా లభించడం హర్షణీయమని జగన్మోహన్ రెడ్డి రైతు బాంధవుడని ఎంఎల్ఎ నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని పాటూరు గ్రామంలో భూ హక్కు భూ పత్రాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రసన్న మాట్లాడుతూ దశాబ్దాలుగా నలుగుతున్న చుక్కల భూముల సమస్య పరిష్కరించి జగన్ రైతుల ముఖంలో సంతోషాన్ని నింపారన్నారు. ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి జగన్ వ్యవసాయానికి పెద్ద పీట వేశారన్నారు. వ్యవసాయ శాఖలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టి రైతులకు వెన్నుదన్నుగా నిలిచారన్నారు. ఆర్‌బికె కేంద్రాల ద్వారా నాణ్యమైన విత్తనాలు ఎరువులు అందించారన్నారు. కార్యక్రమంలో దొడ్డంరెడ్డి బాబు రెడ్డి, పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి, రామిరెడ్డి మల్లికార్జున్ రెడ్డి, నెల్లూరు సుబ్బారెడ్డి, శివని నరసింహారెడ్డి, ఎంపిటిసి పార్వతి, జెడ్‌పిటిసి శ్రీలత, సచివాలయాల కన్వీనర్ ప్రసాద్, పాల్గొన్నారు.

మాజీ ఎంపిటిసికి విక్రమ్‌రెడ్డి పరామర్శ



ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : చేజర్ల మాజీ ఎంపిటిసి ఆత్మకూరు గణేష్ తండ్రి వెంకటేశ్వర్లు ఇటీవల మృతి చెందారు. ఉత్తరక్రియలకు ఆత్మకూరు ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి హాజరై ఆయనను పరామర్శించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

అలసత్వంతో మెట్ట ప్రాంతంలో నిరుద్యోగం

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కటారి అజయ్‌కుమార్

ప్రజాశక్తి-ఉదయగిరి

స్వాతంత్ర్యానంతరం 75 సంవత్సరాలకు కూడా నాయకుల అలసత్వంతో మెట్టప్రాంతంలో నిరుద్యోగం యువతకు శాపంగా మారిందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కటారి అజయ్ కుమార్ విమర్శించారు. రెండవ రోజు సిపిఎం పాదయాత్రలో భాగంగా బుధవారం ఉదయగిరి బస్టాండ్ సెంటర్లో చేరుకున్న పాదయాత్ర బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ముప్పవరపు వెంకయ్య నాయుడు నుండి అనేకమంది రాజకీయ నాయకులు ఇక్కడ నుండే మంత్రులుగా రాజకీయం ప్రాతినిథ్యం వహించారు గానీ సాగు, తాగునీరు ఉపాధి కోసం ప్రయత్నించిన దాఖలాలు లేవని ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్నపూర్ణ జిల్లాగా విశాఖ జిల్లా తర్వాత నెల్లూరు జిల్లా ప్రధానంగా ఉందని 38 మండలాలతో నేడు మెట్ట జిల్లాగా మిగిలిపోయిందని దుయ్యబట్టారు. ప్రాంతానికి ఒక్క ఫ్యాక్టరీ లేక కృష్ణపట్నం ఓడరేవుతో సహా అన్ని ఫ్యాక్టరీలు తిరపతి జిల్లాకు పోయాయని ఒక్క ముఖద్వారం మిగిలిందని ఆవేదన వ్యక్తం చేశారు. గత మంత్రి గౌతమ్ రెడ్డి గౌతమ్ రెడ్డిని మెట్ట ప్రాంతాలలో నిరుద్యోగ నిర్మూలనకు ఫ్యాక్టరీ నిర్మించాలని అడిగామని తెలిపారు. నారాయణపేటకు శాంక్షన్ అయిన ఒక్క ఫ్యాక్టరీని దక్కించుకోలేక బద్వేల్‌కు జగన్మోహన్ రెడ్డి జిల్లాకు పోయిన దుస్థితి ఏర్పడిందన్నారు. ఈ ప్రాంత ప్రజలపై ఇంత నిర్లక్ష్యం ఏమిటని సిపిఎం పార్టీ తరపున ప్రశ్నిస్తున్నామన్నారు. ఉదయగిరి ప్రాంత విద్య, వైద్యం కోసం ఉదయగిరి నుండి నందవరం రోడ్డు ఉదయగిరి నుండి బిజ్జంపల్లి ఘాట్ రోడ్డును ఇంతవరకు నిర్మించకపోవడం దుర్మార్గమన్నారు. ఉదయగిరి పట్టణంలో ఆనకట్ట ఆధునికీకరణ అంటూ విస్తీర్ణం కుదించారని బ్రిటీష్ కాలం నిర్మించిన పాఠశాలలో విద్యార్థులకు బోధన చేయడం బాధాకరమన్నారు. ఇంతవరకు విద్యార్థులకు అటాచ్ హాస్టల్ నిర్మించుకోవడం దురదృష్టకరమన్నారు. ఉదయగిరి చుట్టు పక్కల ప్రజలకు ప్రధానమైన ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం సిబ్బంది లేక ప్రజల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సిపిఎం చేపట్టే పాదయాత్ర ప్రజల ఓట్ల కోసం కాదని రాబోతున్న ఎలక్షన్‌కు మేక పులి వేషంతో మన ముందుకు వస్తున్న వారిని నియోజకవర్గ అభివృద్ధిపై ప్రశ్నించడానికి చైతన్యవంతులు చేసేందుకు సిపిఎంగా ఈ పాదయాత్ర చేపడుతున్నామన్నారు. ప్రతిఒక్కరూ చైతన్యవంతులై విద్య, వైద్యం వలసలు నివారణకు ప్రతి ఒక్కరూ చైతన్యవంతులై ఓట్లను అభ్యర్థించే అభివృద్ధి గురించి గళం విప్పాలని పిలుపునిచ్చారు. అలాగే ఈ పాదయాత్రతో ప్రతి గ్రామంలో ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించామని 13న జిల్లాకు చేరుకొని పై సమస్యలన్నింటిపై దశలవారీగా ఉద్యమాలు చేపడతామని ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన కోరారు. అనంతరం పలువురు వక్తలు జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం సిపిఎం పార్టీ చేపట్టిన డిమాండ్‌లను వివరించారు. కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం అధ్యక్షులు శ్రీరాములు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మూలి వెంగయ్య, జిల్లా కమిటీ సభ్యులు ముత్యాల గురునాథం, లక్ష్మీపతి, ఎం.పుల్లయ్య జిల్లా నాయకులు కాకు వెంకటయ్య, మండల సిపిఎం నాయకులు ఫరిద్దీన్‌భాషా, డివైఎఫ్ఐ నాయకులు నరసింహ, నాయబ్ తదితరులు పాల్గొన్నారు.

మణిపూర్‌కు వెళ్లని ప్రధాని : ఉమెన్ ఫోర్స్

ప్రజాశక్తి-కావలి

మణిపూర్ రాష్ట్రంలో ఐదునెలల క్రితం బయటపడిన తీవ్రమైన అకృత్యాలు, గృహ దహనాలు, హింస, మహిళల నగ్న ప్రదర్శన దేశమాతపైనే గ్యాంగ్ రేప్, హత్యా పర్వాలను ప్రపంచ వ్యాప్తంగా దేశం తలతీనట్లుగా జరిగిన ఐదు నెలలకైనా మోడీకి ఆ రాష్ట్రానికి వెళ్లి, బాధితులను పరామర్శించి భరోసా కల్పించి రావాలనిపించక పోవడం ఆయనకు మహిళలపై ఉన్న నిర్లక్ష్యానికి చులకన భావానికి అద్దం పడుతుందని కావలి ఉమెన్స్ ఫోర్స్ కన్వీనర్ సి.శారద ప్రకటనలో తెలిపారు. ముఖ్యమంత్రికి కేంద్రం పూర్తి మద్దతునిస్తున్న దానికి నిలువెత్తు నిదర్శనమన్నారు. దురాగతాలు బయటకు రాకుండేందుకు ఆపేసిన ఇంటర్నెట్ సౌకర్యాన్ని పునరుద్ధరణ చేసినట్లుగా చేసి, 48 గంటల్లో మరలా ఆపివేసిన ఘనత మాత్రం మణిపూర్ సిఎం బీరేందర్‌కు, ఆయనకు పూర్తి మద్దతిస్తున్న ప్రధానికే దక్కుతుం దన్నారు. ఇంకా అక్కడి రావణకాష్టం మండుతూనే ఉందన్నారు. హింసాకాండ నిరంతరం కొనసాగుతూనే ఉందన్నారు. ఇకనైనా చర్యలు తీసుకోవాలన్నారు.

మాట్లాడుతున్న రెడ్‌క్రాస్ చైర్మన్ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి

రెడ్‌క్రాస్‌లో మెడికల్ క్యాంపు

ప్రజాశక్తి-నెల్లూరు

నెల్లూరు జిల్లా రెడ్‌క్రాస్ కార్యాలయంలో రెడ్‌క్రాస్ చైర్మన్, ఎంఎల్‌సి పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం తలసేమియా పిల్లలకు మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ముందుగా వైద్య బృందం తలసేమియా పిల్లలకు వ్యాక్సినేషన్, 2డి ఎకో, గుండె పరీక్షలు, బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంటేషన్ కోసం హెచ్ఎల్ఎ పరీక్షలను నిర్వహించి మందులు అందజేశారు. రెడ్‌క్రాస్ తలసేమియా క్లినిక్ ద్వారా చిన్నారులకు అందిస్తున్న వైద్య సేవలను వైద్యులు వివరించారు. తలసేమియా పిల్లలకు కోసం ఎంతో సమయాన్ని వెచ్చించి వైద్య సేవలు అందిస్తున్న వైద్యులు సీత, హరిత, రమ్య, భార్గవి, యశోవర్ధన్‌లను అభినందించారు. ఈ సందర్భంగా రెడ్‌క్రాస్ చైర్మన్ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రెడ్‌క్రాస్‌లో ప్రతినెలా 100మంది తలసేమియా వ్యాధితో బాధపడుతున్న పిల్లలకు రక్తం అందించడమే కాకుండా ఉచితంగా మందులు, భోజన వసతి కల్పిస్తున్నామని తెలిపారు. తలసేమియా వ్యాధి జన్యుపరంగా వచ్చే వ్యాధిని బోన్ మ్యారో ట్రాన్స్ ప్లాంటేషన్ చికిత్స ద్వారా దీన్ని పూర్తిగా నయం చేసుకోవచ్చని తెలిపారు. బోన్ మ్యారో ట్రాన్స్ ప్లాంటేషన్‌కు దాదాపుగా రూ.25 లక్షల ఖర్చు అవుతుందన్నారు. ఇటీవల రెడ్‌క్రాస్ డోనార్స్ సహకారంతో ఏడు మంది పిల్లలకు బోన్ మ్యారో ట్రాన్స్ ప్లాంటేషన్ చికిత్స అందించి వారిని పూర్తి ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దినట్లు తెలిపారు. త్వరలో మిగిలిన వారికి కూడా బోన్ మ్యారో ట్రాన్స్ ప్లాంటేషన్ చికిత్స చేయించేందుకు రెడ్‌క్రాస్ ప్రయత్నం చేస్తుందని తెలిపారు.

6న 'జగనన్నకు చెబుదాం..'

ప్రజాశక్తి-సీతారామపురం

జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయని తహశీల్దార్ ఎం.వి.సుధాకర్ బాబు, ఎంపిడిఒ రంగ సుబ్బరాయుడు తెలిపారు. 6వ తేదీన స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణంలో కలెక్టర్ హరినారాయణ్ ఆధ్వర్యంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు సమస్యలు ఎదుర్కొంటున్న మండలంలోని ప్రజలు వారి సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువస్తే సత్వరమే సమస్యలు పరిష్కారమయ్యే అవకాశం ఉందన్నారు. కావున జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని మండలంలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

దళితులపై కొనసాగుతున్న దాడులు

ప్రజాశక్తి-కావలి

దళితులపై దాడులు దౌర్జన్యాలు ఎక్కువ అయిపోయాయని దళితులకు ఎవరు దిక్కు అని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి ప్రశ్నించారు. బుధవారం కావలి ఆర్‌డిఒ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేసి ఎఒకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎస్.మల్లి మాట్లాడుతూ జగనన్న రాజ్యంలో దళితులకు గిరిజనులకు రక్షణ లేకుండా పోయిందని పేర్కొన్నారు. ఇటీవల విశాఖపట్నంలో గాంధీ జయంతి రోజు విశాఖపట్నంలోని పద్మనాభం పోలీస్ స్టేషన్లో దళితులను తీసుకువచ్చి చితకొట్టి కాలు, చేయి విరిచారని తద్వారా చిత్రహింసలకు గురి చేశారని తెలిపారు. పాపు అనే యువకుడిని అసలు ఏ కారణం లేకుండా పోలీస్ స్టేషన్ వెనుకకు తీసుకువెళ్లి కొట్టారని తెలియజేశారు. సమస్యలను గ్రామంలో పరిష్కారం చేసుకుంటారా.. తమకు డబ్బులు ఇవ్వకుండా.. అంటూ చితకొట్టారని ఆవేదన వ్యక్త పరిచారు. అలాగే విశాఖపట్నంలోని డాక్టర్ సుధాకర్ రావును కాళ్లు చేతులు కట్టి తోపుడు బండిపై ఊరంతా తిప్పికొట్టారని, ఆ అవమానంతో అతను మరణించారని తెలియజేశారు. అలాగే ఎంఎల్‌సి సుబ్రహ్మణ్యం డ్రైవర్‌ను కూడా చంపి డోర్ డెలివరీ ఇచ్చారని తెలియజేశారు. ఈ సంఘటనలే కాకుండా నిత్యం దళిత, గిరిజనులకు అధికార పార్టీ వారు చెప్పిన వారిని పోలీసులు చితక్కొడుతున్నా రన్నారు. జగనన్న రాజ్యంలో క్రూరమైన హింస దళితులపై ప్రయోగిస్తున్నారని తెలియజేశారు. కనీసం మానవత్వం కూడా లేకుండా సాటి దళితులపై సానుభూతి చెప్పకుండా జగనన్న నవ్వుకుంటున్నారని ఇట్లాంటి దుర్మార్గులకు ప్రజలు వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని తెలియజేశారు. కార్యక్రమంలో జరుగుమల్లి విజయరత్నం, వెంకటరత్నం, ముక్కు మోహన్ రావు, లక్ష్మినర్సు, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

నినాదాలు చేస్తున్న దళితులు

కొనసాగుతున్న టిడిపి రిలే దీక్షలు

ప్రజాశక్తి-కావలి

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా, టిడిపి పార్టీ కార్యాలయం వద్ద బుధవారం నియోజకవర్గ స్థాయిలోని పార్టీ కుటుంబ సభ్యులతో 26వ రోజు రిలే నిరాహార దీక్షలు ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. దీక్షలో పాల్గొన్న వారంతా "మేము సైతం – బాబు కోసం", "సైకో పోవాలి– సైకిల్ రావాలి", "తెలుగుదేశం పార్టీ వర్ధిల్లాలి", "మాలేపాటి నాయకత్వం వర్ధిల్లాలి", అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సుబ్బానాయుడు మాట్లాడుతూ ఈరోజుకీ చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా 26 రోజులుగా తాము శాంతియుతంగా ఈ రిలే నిరాహార దీక్షలను చేపడుతున్నామన్నారు. కక్ష సాధింపుతోనే ఈ ప్రభుత్వం వ్యవహరించడం దుర్మార్గమన్నారు. ప్రతిఒక్కరూ చంద్రబాబును అరెస్టు చేసిన విధానాన్ని ఖండిస్తున్నారని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి కావాలని చంద్రబాబుపై పగబట్టి జైలుకు పంపారనే భావన ప్రజల్లో ఉందన్నారు. ముఖ్యమంత్రి చేతగాని పరి పాలనను, సైకో మనస్తత్వాన్ని గమనిస్తున్న ప్రజలు, రాబోయే ఎన్నికల్లో బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. ఈసారి కావలిలో ఖచ్చితంగా టిడిపి జెండా రెపరెపలాడుతుందని తెలియజేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు బొట్లగుంట శ్రీహరి నాయుడు, దావులూరు దేవకుమార్, గొట్టిపాటి రాము, అబ్దుల్ హాఫీజ్, మొగిలి కల్లయ్య, ఆవులరామకృష్ణ, అక్కిలిగుంట సూర్యప్రకాష్ రావు, గుత్తికొండ కిషోర్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

దీక్ష చేపడుతున్న టిడిపి నాయకులు

మాతాశిశు మరణాల నివారణపై అవగాహన

ప్రజాశక్తి-కావలి

డాక్టర్ రామ్ సెంటర్ విశ్వోదయ ఆధ్వర్యంలో బుధవారం సంకులవారి తోటలోని మూడు అంగన్‌వాడీ కేంద్రాలలో ఆరోగ్య అవగాహన సదస్సు నిర్వహించారు. డాక్టర్ రామ్ సెంటర్ చైర్మన్ మనోహర్‌రెడ్డి, డైరెక్టర్ తాతిరెడ్డి, సామాజిక కార్యకర్త మాలకొండా రెడ్డి మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకుంటూ, రక్తహీనత లేకుండా చూచుకుంటూ, క్రమం తప్పకుండా డాక్టర్ల దగ్గర వైద్య పరీక్షలు చేయించుకుంటూ ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనివ్వాలన్నారు. అదేవిధంగా లింగవివక్షత ఉండరాదని అవగాహన కల్పించారు. తదుపరి డాక్టర్ రామ్ సెంటర్ విద్యార్థులకు వాటర్ డ్రమ్ము, గర్భిణులు, బాలింతలకు ఐరన్, పోలిక్ సిరప్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎఎన్ఎమ్ నీలిమ, అంగన్‌వాడీ టీచర్లు రాజ్యలక్ష్మి, రుక్మిణీ, పద్మావతి, ఆశా కార్యకర్తలు సుమతీ, స్రవంతి పాల్గొన్నారు.

గ్రంథాలయంలో తనిఖీలు

ప్రజాశక్తి-మర్రిపాడు

వార్షిక తనిఖీలలో భాగంగా స్థానిక గ్రంథాలయాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కె.కుమారరాజా బుధవారం సందర్శించారు. ఆయన గ్రంథాలయంలోని రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. మెంబర్‌షిప్, రీడర్‌షిప్ పెంపుదల చేయాలని సలహాలు సూచనలిచ్చారు. 2022-23 సంవత్సరానికి గ్రంథాలయానికి 890 కొత్త పుస్తకాలు సరఫరా చేశామని, నిరుద్యోగ పోటీపరీక్షలు రాసే విద్యార్థుల కోసం ఆన్ డిమాండ్ ద్వారా పుస్తకాలు పంపిణీ చేస్తామన్నారు. వర్షాలకు భవనం ఉరుస్తూ పుస్తకాలు తడుస్తున్నాయని, గ్రంథాలయ భవన మరమ్మత్తుల కోసం నిధులు మంజూరు చేయాలని గ్రంథ భాండాగారి కోరారు. గ్రంథాలయ సెస్ విషయంలో మండలస్థాయి అధికారులను కలిసి కృషి చేయాలని సూచించారు. ఆయనవెంట ఇన్‌ఛార్జి గ్రంథ భాండాగారి నారాయణ రావు, కెవన్ పల్లి బిడిసి ఎల్ నిర్వాహకురాలు ప్రభావతి ఉన్నారు.

మాలేపాటి హౌస్ అరెస్ట్

ప్రజాశక్తి -కావలి

కావలి నియోకవర్గ ఇన్‌ఛారి మాలేపాటి సుబ్బానాయుడును నెల్లూరు వెళ్లకుండా పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. 2వ పట్టణ సిఐ సుధాకర్ రావు తన సిబ్బందితో వచ్చి, అడ్డుకుని హౌస్ అరెస్ట్ చేసినట్లు తెలిపారు. రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా బుధవారం టిడిపి, జనసేన, సిపిఐ పార్టీల ఆధ్వర్యంలో నెల్లూరు నగరంలోని విఆర్‌సి సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి గాంధీజీ విగ్రహం వరకు శాంతియుత ర్యాలీకి పోవడానికి అనుమతి లేదని కావలి పార్టీ కార్యాలయం నందు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బానాయుడును హౌస్ అరెస్ట్ చేశారు. ఎవరెన్ని అరెస్టులు చేసినా తమ నిరసన తప్పదన్నారు. చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా సంఘీభావం తెలియజేస్తానని సుబ్బానాయుడు అన్నారు.

120 మందికి అన్నదానం

ప్రజాశక్తి-కావలి

సంయుక్త సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర ఆధ్వర్యంలో కావలి పట్టణం నివాసులైన కసుకుర్తి ప్రసాద రావు 5వ వర్ధంతి సందర్భంగా వారి కుమారుడు కసుకుర్తి.సౌందర్ రాజన్ సహకారంతో బుడంగుంట గిరిజన ప్రాంతంలో 120మందికి చికెన్ బిర్యానీ, అరటి పండ్లతో అన్నదానం చేశారు. కార్యక్రమంలో దాత కసుకుర్తి. సౌందర్ రాజన్, వారి కుటుంబ సభ్యులు జి.దుర్గా ప్రసాద్, సంస్థ సభ్యులు ఎమ్‌విఎన్ ప్రసాద్ రావు, షేక్ షఫీ, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర పాల్గొని అన్నదానం చేశారు. ఈ సందర్భంగా దాత కుటుంబ సభ్యులను అభినందించారు.

పలుచోట్ల 'జగనన్న ఆరోగ్య సురక్ష'

కావలిలో ఎంఎల్ఎను పరీక్షిస్తున్న వైద్య సిబ్బంది

ప్రజాశక్తి-కావలి

స్థానిక వెంగళరావు నగర్‌లోని శ్రీ పొట్టి శ్రీరాములు మున్సిపల్ హైస్కూల్ ప్రాంగణంలో 6వ తేదీన "జగనన్న ఆరోగ్య సురక్ష" కార్యక్రమం ఏర్పాట్లపై ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డితో వెంగళరావు నగర్ హెల్త్ సెంటర్ డాక్టర్ రమ్య సారథ్యంలోని వైద్య బృందం చర్చలు జరిపారు. ఎంఎల్ఎకు ఈ సందర్భంగా వైద్య బృందం బిపి చెక్ చేసింది. ముసునూరు-1 వార్డు సచివాలయం హెల్త్ సెక్రెటరీ విజయలక్ష్మి, జగనన్న ఆరోగ్య సురక్ష సర్వేలో పాల్గొన్న ఎంఎల్ఎతో థంబ్ వేయించుకున్నారు. 6న జరిగే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ముసునూరు, బుడంగుంట, బాలకృష్ణారెడ్డి నగర్, వెంగళరావునగర్, తుఫాన్‌నగర్, ఇందిరా నగర్, జనతాపేట సౌత్ తదితర ప్రాంతాల ప్రజలు పాల్గొని స్పెషలిస్ట్ వైద్యులు అందజేసే ఉచిత వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉచితంగా అందించే మందులు తీసుకోవాలని ప్రజలకు ఎంఎల్ఎ సూచించారు.

ప్రజాశక్తి-అనంతసాగరం : మండలం బొమ్మవరంలో జగనన్న ఆరోగ్యసురక్ష వైద్యశిబిరాన్ని ఎంపిపి సంపూర్ణమ్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ఆరోగ్యసురక్ష వైద్య శిబిరంలో ఊపిరితిత్తులు, గుండె, మహిళలకు ప్రత్యేక స్పెషలిస్టు మహిళా డాక్టర్లు, కంటి పరీక్షలు, బిపి, సుగర్ పలు రకాలు వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్య పరీక్షలు అనంతరం ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఆరోగ్య సురక్ష పథకంలో 336మంది పాల్గొని వైద్యపరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో ఎంపిటిసిలు, ఉప సర్పంచ్, జెఎస్ఎస్ మండల కన్వీనర్, వైద్య, ఐసిడిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి రూరల్ : మండల పరిధిలోని చలంచర్ల పంచాయితీ పరిధిలోని పెద్దవరం, పేపర్ వారిపాలెం, లక్ష్మీపురం, గ్రామాలకు చలంచర్ల గ్రామంలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కావలి ఎంపిడిఒ ఎవి కృష్ణమోహన్ పాల్గొన్నారు. అనంతరం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో ఏర్పాటుచేసిన కాన్సల్టేషన్ కౌంటర్, రిజిస్ట్రేషన్ కౌంటర్, ఆరోగ్య శ్రీ కౌంటర్, ల్యాబ్ రేటరీ టెస్ట్ కౌంటర్, అంగన్‌వాడీ స్టాల్ కౌంటర్, మందుల పంపిణీ కౌంటర్‌ను పరిశీలించి రోగులకు అందిస్తున్న వైద్య సేవలు ఆరా తీశారు. కార్యక్రమంలో సర్వాయపాలెం పిహెచ్‌సి డాక్టర్ హరికృష్ణ, చలంచర్ల సర్పంచ్ ఇరువురి అనూష, లక్ష్మీపురం సర్పంచ్ మూసి మాధవి, చలంచర్ల పంచాయతీ కార్యదర్శి శ్యామ్‌సుందర్, హెల్త్ కేర్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, వైసిపి నాయకులు భూసి మల్లికార్జున్, మాజీ జెడ్‌పిటిసి నాయుడు రాంప్రసాద్, మాజీ ఎంపిపి ఇరువురి శ్రీహరి నాయుడు, చలంచర్ల లక్ష్మీపురం, పేపర్ వారిపాలెం, పెద్ద వరం గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

సంపూర్ణ ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సాధన లక్ష్యం..
- ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : సంపూర్ణ ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సాధనే లక్ష్యంగా సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ఆత్మకూరు ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి, జెడ్‌పిటిసి పెమ్మసాని ప్రసన్నలక్ష్మిలు అన్నారు. బుధవారం మండలంలోని అప్పారావుపాలెం ప్రాథమిక పాఠశాలలో జగన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం

నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపిపి కేత వేణు గోపాల్ రెడ్డి, జెడ్‌పిటిసి ప్రసన్న లక్ష్మి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఎంపిపి కేత వేణు గోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి పైసా ఖర్చు లేకుండా సంపూర్ణ వైద్యం అందించడమే ప్రభుత్వ ధ్యేయమని గ్రామంలో ప్రతి ఒక్కరూ వైద్య శిబిరాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. జెడ్‌పిటిసి ప్రసన్న లక్ష్మి మాట్లాడుతూ పేదల ఆరోగ్యాన్ని భద్రత కల్పించాలనే గొప్ప సంకల్పంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పేదలు ధనవంతులతో సమానంగా రైతు సేవలు పొందేందుకు ఆరోగ్యశ్రీ పథకాన్ని రూపొందించారని ఆయన గుర్తు చేశారు. అనంతరం స్టాల్‌ను సందర్శించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ ఐజాక్‌ప్రవీణ్, ఎఒ శ్రీనివాసరావు, ఎంపిటిసి వేణమ్మ, బట్టేపాడు పిఎసి చైర్మన్ బొమ్మిరెడ్డి రవికుమార్ రెడ్డి, మాజీ చైర్మన్ లక్ష్మణ్ రెడ్డి, సచివాలయ కన్వీనర్ హజరత్ నాయుడు, పంచాయతీ అబ్జర్వర్ వెంకటరత్నం, వైద్య బృందం, తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT THE I ADDL. DISTRICT JUDGE : NELLORE
E.P.No. 739 / 2021
Arbitration Case No. 130 / 2019

M/s. Shriram City Union Finance Ltd Branch Office at Nellore-3, Rep.by its GPA Sri **P.Ravindra** -Award - Holder

Vs

1. **Ushodaya Podupu Lakshmi Milk C Managing Partner D.Vijayalakshmi** and 4 others - J.D.Rs

Notice

To,
JDR-1. **Ushodaya Podupu Lakshmi Milk C Managing Partner D.Vijayalakshmi,** resident of Santhi Nagar, Near Govt Hospital, Kovur, SPSR Nellore District.

పై నెంబరున అవార్డు హోల్డర్ 1 మరియు 4 జె.డి.ఆర్స్ తాలూకు స్థిరాస్తిని జప్తుచేయమని కోరుతూ పై తెలిపిన కోర్టులో ఇ.పి. దాఖలు చేసియున్నారు. సదరు ఇ.పి.లో మీకు ఆర్డర్ 21,రూల్ 54 (1ఎ) నోటీసు నిమిత్తం **తే09-10-2023ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పైన తెలిపిన కోర్టులోహాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

డి.ఎస్.వి.రామకృష్ణ కుమార్, బి.కాం., బి.ఎల్.,
అవార్డు హోల్డర్ తరపు అడ్వకేట్, నెల్లూరు.